ప్రచారజాతను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

భువనగిరి అర్బన్, జూన్ 3: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కోసం చేపట్టిన ప్రచార జాతను జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నత విద్యార్హతలు, వృత్తి నిబద్ధత ఉన్న ఉపాధ్యాయుల కృషితోనే ఈ సంవత్సరం టెన్త్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబర్చి జిల్లాను రాష్ట్రంలో ఏడోస్థానంలో నిలిపారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన, విలువలతో కూడిన విద్య అందుతుందని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు 67 సైకిళ్లను ఉచితంగా అందించామని, వచ్చే ఏడాది 200 సైకిళ్లను ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం రాష్ట్రంలోని 33 జిల్లాలో ప్రచార జాత నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడం కోసం బాధ్యతగా తీసుకుని జిల్లాలో ప్రచార జాత నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ప్రాథమిక విద్య బలోపేతం చేయాలని కోరా రు. కార్యక్రమంలో డీఈవో సత్యనారాయ ణ, టీజీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ ఏడీ ప్రశాంత్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ యాదయ్య, సైదులు,మహేశ్, మమత, ముత్యాలు, రాజగోపాల్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు

పారదర్శకంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

భువనగిరి అర్బన్, జూన్ 3: పేదలకు ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా అందజేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇండ్లపై రేకులు, పైకప్పులేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటూ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల సహాయం అందిస్తున్నదన్నారు. ముందుగా బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు రూ.లక్ష వారి ఖాతాలో జమచేస్తామన్నారు. లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందన్నారు. ప్రతి పేద వాడికీ ఇండ్లు ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇలు కట్టుకునే ప్రతి లబ్ధిదారూ బేస్మెంట్ పూర్తి చేసుకుంటే లక్ష, వా ల్స్, పైకప్పునకు దశలవారీగా ఖా తాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్‌సుందర్, హౌసింగ్ పీడీ విజయసింగ్, జడ్పీసీఈవో శోభారాణి, ప్ర జాప్రతనిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి పనిచేయాలి

భువనగిరి అర్బన్, జూన్ 3: ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాలల నిర్వాహకులు పాఠశాల పేరుకు ముందు, వెనుక ఒలింపియాడ్, టెక్నో, జేఈఈ, ఐఐటీ, పబ్లిక్ కోచింగ్, స్పెషల్ క్లాసులని నమోదు చేయించి విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. పాఠశాలల నిర్వహణ పూర్తిగా ప్రభుత్వ నియమనిబంధనలు, అకడమిక్ క్యాలెండర్ మేరకు లోబడి నిర్వహించాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సులకు ఫిట్నెస్ ధ్రువీకరణ పొందాలన్నారు. అర్హత గల డ్రైవర్లను మాత్రమే నియమించాలని, ప్రతి బస్సులో క్లీనర్, ఆయా తప్పనిసరిగా ఉండాలని, డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సు నడుపరాదన్నారు. అర్హత కల్గిన ఉపాధ్యాయులతో బోధన నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం మాత్రమే నిర్ణయించిన ఫీజులు వసూలు చేయాలని, ఉపాధ్యాయుల అర్హతతో కూడిన ఫొటో గుర్తింపు పేర్లతో లిస్టు, ఫీజుల వివరాలు పాఠశాల నోటీస్ బోర్డుపై ఉంచాలన్నారు. పాఠశాలలో పాఠ్య పుస్తకములు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, టై, బెల్ట్, షూస్, ఇతరములు విక్రయించరాదన్నారు. భవన దారుఢ్య ధ్రువీకరణ పత్రం, ఫైర్ సేఫ్టీ లేటెస్ట్ సర్టిఫికెట్స్, సానిటరీ, తాగునీరు వసతి, జిల్లా అధికారుల నుంచి ఎప్పటికప్పుడు జారీ చేయబడిన సూచనలు పాటించాలన్నారు. వారాంతపు సెలవులు, ఇతర పండుగల సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించరాదన్నారు. అనుమతి మేరకు 1.40నిష్పత్తిలో మాత్రమే తరగతి నిర్వహించాలని, అంతకు మించి విద్యార్థులను చేర్చుకున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
★Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont: 9010925134, 8688689268.
NLG_329463

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

LONG TERM COACHING
★BiPC-NEET & MPC-IIT Longterm Coaching Starts Immediately, Sri Chaitanya Jr. College, Hyderabad Contact K. Ashok Reddy, AO-9441884705
NTK-330300

CHANGE OF NAME
I, PACHVA VENKATESWARLU Alias PACHVA VENKATESHWARLU S/o. Anjaneyulu, R/o. H.No. 7-648, Bangarugadda, Miryalaguda (M), Nalgonda Dist., T.G. My name is PACHVA VENKATESWARLU (Old Name) Have changed my name as PACHVA VENKATESHWARLU (New Name) as per Astrology.

పేరు మార్పు కోసం
సిర్వంగి డింపుల్, D/o. కృష్ణ, నా వయస్సు 18 సంవత్సరాలు, డిగ్రీ విద్యార్థిని, R/o. H.No. 2-143, గ్రా॥ జిబ్లాక్‌పల్లి, మం॥ భూదాన్ పోచంపల్లి, జిల్లా॥ యాదాద్రి భువనగిరి. నా ఆధార్ కార్డులో పేరు సిర్వంగి దీపల్‌గా ఉండగా, ఇప్పుడు సిర్వంగి డింపుల్‌గా మార్పు చేయడమైనదని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: నాగాయపల్లి సదస్సులో రైతుల భూసమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

వర్కట్‌పల్లి రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

తుర్కపల్లి, జూన్ 3: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని నాగాయపల్లి, గోపాలపురం గ్రామాల్లో మంగళవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల దరఖాస్తులను పరిశీలించి భూసమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులు భూమికి సంబంధించిన పెండింగ్ సమస్యలు దరఖాస్తు రూపంలో రెవెన్యూ సదస్సులో అందజేయాలన్నారు. ఈ సందర్భంగా నాగాయపల్లిలో 50 దరఖాస్తులు , గోపాల్‌పురంలో 48 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యా, ఆర్ఐ జహంగీర్ తదితరులున్నారు.

భూ భారతితో రైతులకు ప్రయోజనం

వలిగొండ, జూన్3: భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని ఎం.తుర్కపల్లి, వర్కట్‌పల్లి గ్రామాల్లో భూభారతి సదస్సులు ప్రారంభమయ్యాయి. వర్కట్‌పల్లి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు భూసమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎం.తుర్కపల్లి సదస్సులో 13 దరఖాస్తులు, వర్కట్‌పల్లిలో 5 దరఖాస్తులను స్వీకరించి రసీదులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, నాయబ్ తహసీల్దార్ పల్లవి, అధికారులు మనోహర్, కరుణాకర్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

రాజాపేట, జూన్ 3: రైతులు భూసమస్యలను పరిష్కరించుకోవాలని తాసీల్దార్ అనిత అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లిలో భూభారతి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ..భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు వినియోగించుకోవాలి

బీబీనగర్, జూన్ 3: భూభారతితో భూమి సమస్యలు పరిష్కారమవుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలోని మహదేవ్‌పూర్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలకు వచ్చే రెవెన్యూ అధికారులు సమస్యలకు పరిష్కారం చూపుతారన్నారు. ఆయన వెంట భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, గోలి పింగళ్‌రెడ్డి, పాటోళ్ళ శ్యామ్‌గౌడ్, దండెం ప్రభాకర్ ఉన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 3: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహదపడుతుందని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని మెహర్‌నగర్, జగత్‌పల్లి గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి నివృత్తి చేయాలన్నారు. భూ భారతి చట్టం అప్పీలు వ్యవస్థను అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులందరూ సదస్సును వినియోగించుకోవాలని సూచించారు. కొత్త పాస్‌బుక్‌లో పేరు తప్పులు పడ్డా నమోదు కాక, సాదాబైనామా కబ్జాలో ఉన్నా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలను అనుసరిస్తూ సాదాబైనామా పీవోటీలను క్రమబద్ధీకరిస్తామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐలు గుత్తా వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, మల్లేశ్‌యాదవ్, శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు మండలంలో...

మోత్కూరు, జూన్ 3: ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నదని, తాసీల్దార్ జ్యోతి అన్నారు. మండలంలోని పాటిమట్లలో సదస్సు నిర్వహించి, రైతుల నుంచి 21 దరఖాస్తులు స్వీకరించా రు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతుల దరఖాస్తులు పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప తాసీల్దార్ ఉపేందర్, ఆర్ఐలు సుమన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగూడూరులో...

అడ్డగూడూరు, జూన్ 3: ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కారం కానున్నాయని తాసీల్దార్ శేషగిరిరావు అన్నారు. చిన్నపడిశాలలో సదస్సును నిర్వహించి రైతులు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామంలోని 120 సర్వే నంబర్‌లో 0.38 గుంటల భూమి తమ పేరున ఆన్‌లైన్ కాలేదని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని మహిళా రైతు తుమ్మల భారతమ్మ వాపోయింది.గ్రామంలో పలువురు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

గుండాల మండలంలో...

గుండాల, జూన్ 3: ప్రభుత్వం చేపట్టిన భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ హరికృష్ణ కోరారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, వంగాల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి గ్రామంలో 25 సాదాబైనామా, 10 సాధారణ దరఖాస్తులు, వంగాలలో 4 సాదాబైనామా దరఖాస్తులతో పాటుగా 1 సాధారణ దరఖాస్తు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

టిప్పర్ ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి

భువనగిరి అర్బన్, జూన్ 3: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వృద్ధుడిని టిప్పర్ ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..యాదగిరిగుట్టకు చెందిన కీర్తివెంకటేశ్వర్లు (60) ద్విచక్ర వాహనంపై వడాయిగూడెం గ్రామానికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో వడాయిగూడెం బస్‌స్టేజీ వద్ద యాదగిరిగుట్టకు వెళ్లడానికి యూ టర్న్ తీసుకుంటుండగా యాదగిరిగుట్ట నుంచి రాయగిరి వైపు వస్తున్న టీఎస్05యూఏ 0658 నెంబర్ టిప్పర్ ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెం దాడు. మృతుడి భార్య కీర్తిఅరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై వీరాస్వామి తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా కేహెచ్ఆర్ ఫౌండేషన్

ఆత్మకూరు(ఎం), జూన్ 3: మండలంలోని సింగారంలో మందుల వెంకటయ్యకు చెందిన పురి గుడిసె ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో సోమవారం దగ్ధమైంది. గుడిసెలోని నగదు, వస్తువులు, సరుకులు పూర్తిగా దగ్ధంకావడంతో బాధిత కుటుంబసభ్యులు రోడ్డుపాలయ్యారు. విషయం తెలుసుకున్న కేహెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి బాధిత కుటుంబానికి మంగళవారం రూ.50వేలతోపాటు నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, లింగస్వామితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు వరి, పెసర విత్తనాలు అందజేత

మోటకొండూర్, జూన్ 3: నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాడ రైతువేదికలో రైతులకు వరి, పెసర విత్తనాలను మండల వ్యవసాయ అధికారి రమాదేవి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి, మంచి దిగుబడి పొందేలా వ్యవసాయ శాఖ పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త హిమబిందు, ఏఈవోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లిలో మొబైల్ టీబీ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో మనోహర్

టీబీ రహిత సమాజం కోసం కృషి చేయాలి

తుర్కపల్లి, జూన్ 3: టీబీ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్‌వో మనోహర్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మొబైల్ టీబీ పరీక్ష కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కొత్తరకం టీబీ టెస్ట్‌ల ద్వారా తక్కువ సమయంలో మెరుగైన ఫలితాలు అందించి, నివారణలో కీలకపాత్ర పోషిస్తుం దన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయిశోభ, రుచిర. సిబ్బంది పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఆలేరు టౌన్, జూన్ 3: ఆలేరు ఎస్సీ కాలనీకి చెందిన తాటికాయల దీపకళ ఇంట్లో చోరీ జరిగింది. ఆదివారం ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి హైదరాబాదుకు వెళ్లారు. మరుసటి రోజు రాత్రి ఇంటికి చేరుకున్నారు. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి బీరువాను చూడగా అందులోని 7 తులాల బంగారం, వెండి నగలు, రూ.2 లక్షల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సీకాలనీలోని ఘటనా స్థలానికి యాద్రాది ఏసీపీ శ్రీనివాస నాయుడు, సీఐ కొండల్‌రావు వచ్చి పరిశీలించారు. బాధితురాలు దీపకళ ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఆలేరు ఎస్ఈహెచ్‌వో కొండల్‌రావు మంగళవారం రాత్రి తెలిపారు.

మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు

వానకాలానికి రైతు భరోసా ఇవ్వాలి

భువనగిరి అర్బన్, జూన్ 2: వానకాలం ప్రారంభమైందని, రైతుల పెట్టుబడికి ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018 ఆగస్టు 15న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈపథకం 2024 వానకా లం వరకే వచ్చిందన్నారు. ఎకరాకు రూ.7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6 వేలకు తగ్గించి, 2025 యాసంగిలో 53.4 లక్షల మందికి రూ.4,366ల కోట్లు 72 లక్ష ల ఎకరాలకు మాత్రమే చెల్లించిందన్నారు. ఆ తర్వాత చెల్లింపులు జరగలేదని, 2025-26 సంవత్సరానికి వానకాలం ప్రారంభమవుతున్నదని, 70లక్షల మంది రైతులకు రూ.7, 320 కోట్లు రైతు భరోసా కింద చెల్లించాలన్నారు. అప్పుడే రైతులు విత్తనాలు ఎరువు లు కొనుగోలు చేస్తారని, 18 నుంచి 59 ఏండ్ల మధ్య వయస్సు కలిన రైతులకు మా త్రమే రూ.5లక్షల బీమా వర్తింపజేస్తున్నారని అన్నారు. 2024-25లో 42.16లక్షల మం దికి రూ.1.433.33 కోట్లు ప్రీమియం చెల్లించగా 12,355 మందికి రూ.616.75 కోట్లు మాత్రమే పరిహారం చెల్లించారని తెలిపారు. బీమా సౌకర్యం కల్పించడంలో వ్యవసాయ శాఖ పనితీరు ప్రణాళికాబద్ధంగా లేదన్నారు. వానకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో జహంగీర్, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, అలివేలు, చంద్రారెడ్డి, యాదిరెడ్డి, సంజీవరెడ్డి, సత్యరాజయ్య, శంకర య్య, సత్యనారాయణ, భాస్కర్ ఉన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరు టౌన్, జూన్ 3: వాసాలమర్రిలో ఈ నెల 6న జరిగే బహిరంగ సభ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరులోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ అఖిల పక్ష కమిటీ నాయకులు మంగళవారం మాట్లాడారు. ఆలేరు పేరుకే నియోజకవర్గం కానీ వ్యాపార, విద్య, వైద్యం, పారిశ్రామిక మొదలగు రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయిందని వారు మండిపడ్డారు. ఆలేరు అభివృద్ధి చెందాలంటే కేవలం రెవెన్యూ డివిజన్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఆలేరు అభ్యర్థి అయిలయ్యను గెలిపిస్తే ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం వాసాలమర్రి బహిరంగ సభలో ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించిన బహిరంగ సభలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలేరు నుంచి బీర్ల అయిలయ్యను గెలిపిస్తే 100 రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీర్ల అయిలయ్యను గెలిపిస్తే ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఆలేరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. ఈ ముగ్గురు ఆలేరు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వాసాలమర్రిలో సీఎం రేవంత్‌రెడ్డి రెవెన్యూ డివిజన్ చేస్తామని అధికారికంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షం లో గతంలో చేసినట్లుగా వివిధ రకాలుగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేశ్, కేమిడి ఉప్పలయ్య, మొరిగాడి చంద్రశేఖర్, నంద గంగేశ్, బాంబే రవి, సముద్రాల సత్యం, కామిటికారి అశోక్, జూకంటి పౌల్, పంగ రవి, జన్న మల్లేశం, అంజి బాబు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆలేరు రెవెన్యూ డివిజన్ అఖిలపక్ష కమిటీ

పాటిమట్లలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న జయశంకర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు మధుబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విమల

విత్తనోత్పత్తి గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మోత్కూరు, జూన్ 3: గ్రామాలను విత్తనోత్పత్తి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ కృషి చేస్తున్నదని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ మధుబాబు అన్నారు. మంగళవారం మండలంలోని పాటిమట్ల రైతువేదికలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు కేఎన్ఎం రకం 10 కిలోలు, ఎంజీజీ 385 పెసరు 2 కిలోల విత్తనాలను 39 మంది రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటకు మూలం నాణ్యమైన విత్తనమన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చేసిన పరిశోధనా ఫలితాలు రైతుల దరికి చేరాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసిందన్నారు. పరిశోధనా కేంద్రాల్లో సాగు చేయగా వచ్చిన దిగుబడి నుంచి శుద్ధీకరణ చేసిన విత్తనాలు మొదటిసారిగా ప్రతి గ్రామానికీ చెందిన ముగ్గురు రైతులను ఎంపిక చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. వారి దిగుబడిని ప్రతిరైతుకూ పంపిణీ చేసి భవిష్యత్‌లో విత్తనోత్పత్తి గ్రా మాలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రైతులకు వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విమల, ఆలేరు ఏడీ ఏ పద్మావతి, ఏవో కీర్తి, హెచ్ఈవో కవిత, ఏఈవోలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

పెన్షన్ దరఖాస్తులు స్వీకరించాలి

భువనగిరి అర్బన్, జూన్ 2: జిల్లాలో అర్హుల నుంచి పెన్షన్లకు దరఖాస్తులు స్వీకరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం జాతీయ కుటుంబ ప్రయో